www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 28 డిసెంబరు 2025
5
చిత్తూరు



టమాటా ధర పైపైకి..

- సోమల సంతలో కిలో రూ.80
- వినియోగదారులు అయోమయం

ప్రజాశక్తి- సోమల: మండల కేంద్రం సోమల వారపు సంతలో కిలో టమాట రూ. 80 ధర పలికింది. సోమల, ఎస్‌నడింపల్లి, ఇరికిపెంట గ్రామాల నుండి వచ్చిన ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు. కిలో టమాటా 80 రూపాయలు ధర పలకడంతో పాటూ కూరగాయలు సైతం కిలో 40 రూపాయల నుండి 60 రూపాయలు వరకు ధర పలికింది. ధరలు చూసి పేదలు ఏమి కొనాలో తెలియక విస్తు పోయారు. కూలిపనిచేసుకునే పేదలు ఈ ధరలు విని వెనుతిరిగి వెళ్లారు.



శిశు మరణాలపై
జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమీక్ష

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి సుధారాణి ఆదేశాలతో డిఐఓ డాక్టర్ హనుమంతరావు జిల్లాలో నవంబర్‌లో నమోదైన 18 శిశు మరణాలపై డాక్టర్లు, సిబ్బందితో శనివారం ప్రత్యక్ష సమీక్ష నిర్వహించారు. గర్భస్థ సమయం నుంచి ప్రతి గర్భిణీకి వెయ్యి రోజుల కేర్ అవసరమని, హై రిస్క్ గర్భిణులపై ప్రత్యేక నిఘా అవసర మని, గర్భస్థ సమయం నుంచి కాన్పు అయ్యే వరకు తప్పనిసరిగా డాక్టర్లు నాలుగు సార్లు చెకప్‌తో పాటు పౌష్టికాహారం , హైరిస్కు లక్షణాలు, రక్తహీనత తదితర వాటికి ఎప్పటి కప్పుడు చికిత్స చేస్తూ అత్యవసరమైతే పెద్ద ఆస్పత్రికి రిఫర్ చేసి సులభ కాన్పు అయ్యేలా చూడాలన్నారు. బాల్య వివాహాలు జరగకుండా టీనేజీ ప్రెగ్నెన్సీపై ప్రత్యేక నిఘా ఉంచాల న్నారు. ప్రతి నెల పిహెచ్‌సిలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ 9వ తేదీ ఖచ్చితంగా అందరూ గర్భిణులకు పరీక్షలు నిర్వ హించి, పౌష్టికాహారంపై సూచనలు ఇచ్చి మందులు పంపిణీ చేయా లన్నారు. ఎవరికైనా గర్భిణీకి క్లిష్టతర సమస్యలు ఉంటే (గుండె జబ్బులు, థైరాయిడ్, బిపి , షుగర్) వారికి ప్రత్యేకంగా చికిత్స చేయించాలన్నారు. హైరిస్క్ గర్భిణులను ముందస్తుగానే గుర్తించి వారికి ప్రత్యేక చికిత్స, రిఫరెన్స్, ఒక వారం ముందే ఆస్పత్రిలో జాయిన్ చేయించడం, సులభకాన్పు అయ్యేలా చూడాలని తెలిపారు. తక్కువ బరువుతో పుట్టిన చంటి బిడ్డలకు, ఏదైనా చిన్న సమస్య ఉన్న వెంటనే పిల్లల డాక్టర్ దగ్గరకు పంపి చికిత్స చేయించాలన్నారు. నిత్యం గర్భిణులపై, ఆశ కార్యకర్త ఏఎన్ఎంలు ప్రత్యేక నిఘా ఉంచి ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకుంటే శిశు మరణాలు లేకుండా చూడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డిసి హెచ్ఎస్ డాక్టర్ పద్మాంజలి, డాక్టర్ ఉష్శ్రీ, డాక్టర్ లత, డాక్టర్ భార్గవ్ యోగేష్, డాక్టర్ రమ్య, డాక్టర్ అనూష, రోజారాణి, వెంకటేశ్వరి, మోహన్ బాబు, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

మహిళపై అఘాయిత్యం

- అత్యాచార ఘటన ఆలస్యంగా వెలుగులోకి..
- కేసు నమోదు

ప్రజాశక్తి-కుప్పం: కుప్పం మండలంలో ముగ్గురు యువకులు 22 ఏళ్ల వివాహిత బలవంతంగా తీసుకెళ్లగా అందులోని ఓ యువకుడు అత్యాచారానికి పాల్పడ్డ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. అటవీ సమీపంలో వ్యవసాయ పొలాల వద్ద నివాసిస్తున్న మహిళ మేకల కొట్టంను శుభ్రం చేస్తుండగా కుప్పం మండలం ఎన్ కొత్తపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు మహిళను బలవంతంగా తీసుకెళ్లగా వారిలో ఓ యువకుడు అత్యాచా రానికి పాల్పడడంతోపాటు 'ఎవరికైనా చెబితే నిన్ను, నీ భర్తను చంపేస్తాం..!' అంటూ బెది రిం చడంతో ఈ వ్యవహారం ఆలస్యంగా వెలుగు చూసింది. అయితే ఈనెల 17వ తేదీ ఈ ఘటన జరిగినట్లు బాధితురాలు కుప్పం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

యువతిపై అత్యాచార యత్నం

ప్రజాశక్తి - ఎస్ఆర్‌పురం: నిద్రిస్తున్న ఓ యువతిపై అత్యాచార యత్నానికిపాల్పడిన ఘటన ఎస్ఆర్ పురం మండలంలో శనివారం చోటుచేసుకుంది. మండలం లోని క్షీరసముద్రానికి ఓ ఇంటి యజమా ని చిన్న కుమార్తె (25)పై అదే గ్రామానికి చెందిన కృష్ణయ్య కుమారుడు జగదీష్ (21) అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు. దీంతో ఆమె కేకలు వేయడంతో అక్కడే పక్కనే వున్న కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకునే లోపు ఆ వ్యక్తి గోడ దూకి పారిపోయాడు. బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు ఎస్ఐ సుమన్‌కేసు నమోదు చేశాడు. గాలింపు చర్య చేపట్టి క్షీరసముద్రం వద్ద వున్న నిందితుడు జగదీష్‌ను అరెస్టు చేశారు.

సిఐటియు 18వ
అఖిలభారత మహాసభలను జయప్రదం చేయండి

- జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించిన మునిరాజా
- లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు పిలుపు

ప్రజాశక్తి-పలమనేరు: విశాఖపట్నంలో ఈ నెల 31వ తేదీ నుంచి నిర్వహించనున్న సిఐటియు 18వ అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా పలమనేరు పురవీధుల్లో నిర్వహించిన బైక్ ర్యాలీలో వాడ గంగరాజు మాట్లాడుతూ భారతదేశానికి దిక్, దిశ నిర్దేశం చేసే సిఐటియు 18వ అఖిల భారత మహాసభలు విశాఖపట్నంలో ఈ నెల 31వ తేదీ నుండి జనవరి 4 వ తేదీ వరకు ఐదు రోజుల పాటు నిర్వహిస్తారని కార్మికులకు అన్యాయం చేసే నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేసే వరకు సిఐటియు పోరాటం చేస్తుందన్నారు. దేశంలోనే కార్మిక పోరాట యోధులు మహాసభల్లో పాల్గొనాలన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 30 దేశాల నుండి ప్రపంచ కార్మిక సంఘాల నాయకులు ఉపన్యసిస్తారని తెలిపారు. దేశంలో కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న సిఐటియు మహాసభలను జయప్రదం చేయడానికి ప్రతి సభ్యుడు యావత్తు కార్మికుల్లో ప్రచారం చేయాలని పిలుపు ఇచ్చారు. మహాసభల నిర్వహణకు ప్రతి సభ్యుడు హృదయపూర్వకంగా తన వంతు ఆర్థిక సహాయం అందించాలని సిఐటియు చిత్తూరు జిల్లా కమిటీ తరఫున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జీవిత బీమా సంస్థ తరఫున మునిరాజా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి హరిగిరి ఓబుల రాజు, సిఐటియు జిల్లా కార్యదర్శి గిరిధర్ గుప్తా మాట్లాడుతూ కార్మిక పక్షాన ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలని నినదించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలని ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసే యత్నంలో కేంద్ర ప్రభుత్వం ఉండడం దుర్మార్గమన్నారు. కాపాడుకోవడానికి ప్రజలు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఈ మహాసభల్లో అనేక రకాల కార్మిక, ఉద్యోగుల, ప్రజల సమస్యలపై నిర్మాణాలు చేసి బలమైన పోరాటాలకు ఈ మహాసభలు నాంది పలుకు తుందన్నారు. ఇతర సిఐటియు నాయకులు కార్యకర్తలు కుమార్ స్వామి, జయంతి, రాజా, సుధాకర్, శంకర్ , ప్రతాప్, ధనమ్మ, ప్రియ, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



సిఐటియు ఆధ్వర్యంలో పలమనేరులో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం


స్కూలును తనిఖీ చేస్తున్న డీఈవో రాజేంద్రప్రసాద్

ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండలంలోని వేపంజేరి, గంగాధర నెల్లూరు డిఇఓ రాజేంద్రప్రసాద్ శనివా రం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థుల ప్రగతిని వందరోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా రాసిన జవాబు పత్రాలను పరిశీలించారు. విద్యార్థులు ఉపాధ్యాయులతో చర్చించారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అమలవుతున్న జిఎఫ్ఎల్ఎన్ ను పరిశీలించారు. ముస్తాబు కార్యక్రమాల అమలును పరిశీలించి, విద్యార్థులకు ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చారు. మండల విద్యాధికారి కార్యాలయాన్ని సందర్శించి సిఆర్ఎంటిలకు, ఆఫీసు సిబ్బందికి పదో తరగతి వంద రోజుల యాక్షన్ ప్లాన్‌పై జిఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాలపై పరీక్షపై చర్చ, ఎన్‌రోల్‌మెంటుపై తగిన సూచనలు చేసి వాటిని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు ఆంజనేయులు శెట్టి, గుణశేఖర్ రెడ్డి, పలువురు టీచర్లు పాల్గొన్నారు.

గో సంరక్షణ ట్రస్ట్‌కి విరాళం


గో సంరక్షణ ట్రస్ట్‌కి విరాళం అందిస్తున్న దాత

ప్రజాశక్తి-ఐరాల: శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం గో సంరక్షణ ట్రస్ట్‌కు చిత్తూరుకు చెందిన హేమ స్వరూప్ కుటుంబ సభ్యులతో కలిసి రూ. 1,00,232 విరాళం అందిం చారు. వారికి ఆలయ ఏఈవో రవీంద్రబాబు దర్శన ఏర్పాట్లు చేసి స్వామి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో సిఎఫ్ఓ నాగేశ్వర రావు పాల్గొన్నారు.


గ్రామంలో దారిని పరిశీలిస్తున్న రెవెన్యూ అధికారులు, పోలీసులు

నాగిరెడ్డిపల్లికి రోడ్డు సౌకర్యం కల్పించండి

అధికారులకు మహిళలు వినతి

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికి శాశ్వత రోడ్డు నిర్మాణం చేపట్టాలని గ్రామ మహిళలు అధికారులను కోరారు. తహశీల్దార్ ఎంఎస్ ప్రసన్నకుమార్, బైరెడ్డిపల్లి సీఐ పరశురాముడు శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళ్లిన సందర్భంగా గ్రామ మహిళలు వారి వద్దకు వెళ్లి సమస్యలు వివరించారు. గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో స్కూలుకు వెళ్లే పిల్లలు బస్సులో ప్రయాణించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, గ్రామస్తులు మండల కేంద్రానికి వెళ్లాలంటే అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని మహిళలు వివరించారు. ముఖ్యంగా దారి విషయంలో తరచూ గొడవలు జరుగు తుండటంతో ఇటీవల ఫిర్యాదు కూడా నమో దైందని వారు తెలిపా రు. ఈ నేపథ్యంలో తహశీల్దార్ ప్రసన్న కుమార్, సీఐ పరశు రాముడు ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో దారిని పరిశీలించి ప్రాథమిక సర్వే నిర్వహించారు. మహిళలు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా సీసీ రోడ్డు నిర్మించి శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై తహశీల్దారును ప్రశ్నించగా సోమవారం పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించి రోడ్డు నిర్మాణానికి అవసరమైన విస్తీర్ణం, వ్యయ భారం ఎంతవరకు ఉంటుందో నిర్ణయిస్తామని తెలిపారు.

నేడు జల్లికట్టు

- ఏర్పాట్లు పూర్తి - యూత్ ఆధ్వర్యంలో అన్నదానం


జల్లికట్టుకు వీధిని సిద్ధం చేసిన నిర్వాహకులు

ప్రజాశక్తి - వెదురుకుప్పం: జిడి నెల్లూరు నియోజక వర్గ పరిధిలోని వెదురు కుప్పం మండలం, పచ్చికా పల్లం పంచా యతీ, చిన్న పోట్టుచేను గ్రామంలో జల్లికట్టు (పట్టీల పండగ) ఆదివా రం నిర్వ హించ నున్న ట్లు గ్రామస్తులు శనివా రం మీడియాకు తెలిపా రు. ఆ గ్రామంలోని నడివీధిలో పశువులు పరుగులు తీసేటందుకు సర్వం సిద్ధం చేసినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు వచ్చిన వారికి యూత్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహిస్తామని తెలిపారు.

దర్శనాల్లో సామాన్యులకు పెద్ద పీట

- వైకుంఠ ఏకాదశి, ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా కాణిపాక ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు
- ఏర్పాట్ల సమన్వయ సమావేశంలో కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాశక్తి-ఐరాల: ప్రతి సంవత్సరం ఆంగ్ల సంవత్సరాది జనవరి 1వ తేదీని పురస్కరిం చుకుని కాణిపాక వరసిద్ధి వినాయక ఆలయం వద్ద దర్శన ఏర్పాట్లు పూర్తిచేస్తున్నామని, సామాన్య భక్తులకుపెద్దపీట వేయనున్నట్లు కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. వైకుంఠ ఏకాదశి, ఆంగ్ల సంవత్స సందర్భంగా కాణిపాక వరసిద్ధి వినాయక ఆలయం వద్ద దర్శన ఏర్పాట్లపై శనివారం కాణిపాకం ఆలయ ఆవరణలోని సమావేశం మందిరంలో ఎస్‌పి తుషార్ డూడి, పూతలపట్టు ఎంఎల్‌ఏ కలికిరి మురళి మోహన్, ఆలయ ఈఓ పెంచాల కిశోర్, ఆలయ ఛైర్మన్ మణి నాయుడులతో కలిసి వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆంగ్ల సంవత్సరాది జనవరి 1వతేదీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి దర్శనానికి భారీ ఎత్తున భక్తులు వస్తారని అందుకు అనుగుణంగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆలయ అధికారులను ఆదేశించారు. ఈ నెల 30, 31 వైకుంఠ ఏకాదశి, ద్వాదశి, ఆంగ్ల సంవత్సరాది జనవరి 1వ తేదీలలో సుమారు 60 వేల మందికి పైగా భక్తులు స్వామి వారి దర్శనానికి వచ్చే అవకాశం వుందని, సామాన్య భక్తులకు సంతృప్తికర దర్శనం కలిగించడంలో భాగంగా ఆలయ కార్య నిర్వహణ అధికారితో సమన్వయం చేసుకుని సంబంధిత శాఖల అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తోపులాటలు చోటుచేసుకుండా ఆలయం లోపల, బయట పకడ్బందీగా క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని ఆలయ అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆర్‌టిసి బస్సులు నడపాలని ఏపిఎస్‌ఆర్‌టిసి అధికారులను, నిరంతర విద్యుత్ సరఫరా, విద్యుత్ దీపాలంకరణ, అత్యవసర అవసరాల కోసం జనరేటర్లు ఏర్పాటు చేసుకోవాలని ఎస్‌పిడిసిఎల్ అధికారులను, ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించా మన్నారు. పోలీస్ సిబ్బంది ద్వారా బందోబస్తు ఏర్పాట్లు చేస్తామని, అగ్నిమాపక శాఖ ద్వారా ఫైర్ ఇంజిన్‌ను అందుబాటులో ఉంచుతా మన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో భక్తులకు దర్శనం కల్పిస్తామన్నారు. భక్తులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశ్యంతో ఈ మూడు రోజులు అంతరాలయ దర్శనం ఆపివేశామని తెలిపారు. ఎస్‌పి మాట్లాడుతూ ఆంగ్ల సంవత్సరాదికి ఆలయం వద్ద చిత్తూరు డిఎస్‌పి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేస్తామన్నారు. వీటితో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్త కుండా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. వాహనాల పార్కింగ్ సంబంధించి స్థలం పరిశీలించామన్నారు. జిల్లా అధికారుల సమన్వయంతో జాయింట్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తామన్నారు. సుమారు 200 మందికి పైగా పోలీస్ సిబ్బందిని నియమించి కట్టుదిట్టమైన బందోబస్తు చేపట్టామని తెలిపారు. పూతలపట్టు ఎమ్మెల్యే మాట్లాడుతూ గత సంవత్సరం సుమారు 60 వేల మంది స్వామి వారిని దర్శించుకున్నారని ఈ ఏడాది పెరగ వచ్చుని అందుకు అనుగుణంగా దర్శనం కలిగించే ఏర్పాట్లు చేస్తా మన్నారు. ఆలయం వద్ద ఏర్పాట్లకు సంబంధించి కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశా రన్నారు. ఈ సమన్వయ సమావేశంలో అడిష నల్ ఎస్‌పి, చిత్తూరు ఆర్‌డిఓ, జిల్లా అధికారులు, ఆలయ ఈవో పెంచల కిషోర్, ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, కమిటీ బోర్డు మెంబర్‌లు, తహశీల్దారు లోకేశ్వరి, ఎంపీడీవో చంద్రశేఖర్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

మలుపులో గోతులు..ప్రమాదాలకు పిలుపు..

- నిర్లక్ష్యంగా వదిలేశారు
- నెలలు గడుస్తున్నా పట్టించుకోనివైనం

ప్రజాశక్తి -వెదురుకుప్పం: రద్దీగా ఉండే కూడలి.. నిత్యం జనసంచారం.. ప్రజల సౌకర్యార్థం ఆర్‌టీసీ బస్సులు రోజూ తిరుగుతూ ఉంటాయి. ఎక్కువ భాగం రైతులు, విద్యార్థులు చదువుల కోసం తిరుపతికి, పక్క రాష్ట్రమైన పల్లిపట్టుకు వెళు తుంటారు. మలుపులో రెండు గోతులు తీసి అలానే వదిలేశారు. మండల అధికారులు, ఆ గోతుల పక్కనే వాటిని చూస్తూ వెళు తుంటారు. అయినా స్పందించే నాథుడే లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ఎవరో ఒకరు ఆ గుంతల్లో పడి లేచి వెళితే కాని అధికారులు పట్టించుకోరా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

మలుపులో గోతులు..పట్టించుకోని అధికారులు

వెదురుకుప్పం మండలం, పచ్చికాపల్లంలో కార్వేటి నగరం వైపు మలుపు వద్ద పల్లిపట్టుకు వెళ్లే రహదారి ఆనుకొని రెండు గుంతలు తవ్వారు. ఫైబర్ నెట్ మరమ్మతులు ఉండటంతో ఈ సిమెంట్ రోడ్డును పగలగొట్టి అలానే వదిలేసినట్లు స్థానికులు చెబుతున్నారు. అడిగే నాథుడే లేక ఇలా ఇష్టానుసారంగా ప్రభుత్వ రోడ్లను ధ్వంసం చేస్తున్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. నిత్యం ఇటు వెళ్లే ప్రయాణికులు ఎక్కడ ప్రమాదాలకు గురి కావాల్సి వస్తుందోనని గుండెలను అరచేతిలో పట్టుకుని వెళ్లాల్సి వస్తోం దన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరుతున్నారు.


గోతిని తవ్వి నిర్లక్ష్యంగా వదిలేసిన దృశ్యం

త్వరలో స్వచ్ఛమైన నీటి సరఫరా

- వాటర్ ట్రీట్‌మెంటు ప్లాంటు తనిఖీలో పలమనేరు మున్సిపల్ కమిషనర్

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరుకు త్వరలో స్వచ్ఛమైన నీటిని సరఫరా చేస్తామని పలమనేరు మున్సిపల్ కమిషనర్ ఎన్‌వి రమణారెడ్డి పేర్కొన్నారు. ఆ మున్సిపాల్టీ పరిధిలోని కాలవపల్లి జలాశయం, ఎద్దులసంత వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను కమిషనర్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలవపల్లి జలాశయం పూర్తి స్థాయిలో నిండడంతో పలమనేరు పురపాలక పరిధిలో మరింత మెరుగైన, స్వచ్ఛమైన నీటిని అందించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్థానిక ఎద్దులసంత వీధిలోని వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌లో పనులను పర్యవేక్షించి తగు సూచనలు జారీ చేశారు. పారిశుధ్యం, నీటి సరఫరా రోజువారీ తనిఖీలో భాగంగా నిరంతరం పంప్ హౌస్‌ను, ఇఎల్ఎస్ఆర్ ట్యాంకులను, నీటి బోర్ల లో ఉన్న నీటి సామర్థ్యాన్ని నీటి లభ్యత లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఓవర్ హెడ్ ట్యాంక్ లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని , క్లోరిన్ టెస్ట్ (ఆర్‌సి టెస్ట్) ను చేసి ప్రజలకు పరిశుభ్రమైన నీటిని అందించాలని సిబ్బందికి తగు సూచనలు అందించారు. పైపుల లీకేజీలను ఎప్పటికప్పుడు అరికట్టా లని, నీటి వృథా, కలుషితం కాకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సురేష్ బాబు, డిప్యూటీ ఇఇ ఆర్ స్నేహ ప్రియ, అసిస్టెంట్ ఇంజనీర్, పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.


వాటర్ ట్రీట్‌మెంటు ప్లాంటును తనిఖీ చేస్తున్న కమిషనర్

విజేతలకు నగదు బహుమతులు అందజేత

ప్రజాశక్తి- గంగవరం (పలమనేరు రూరల్): స్థానిక మదర్ థెరిసా ఇంజనీర్ కళాశాలలో రెండు రోజులు పాటు 24 అవర్స్ వెబ్సైట్ డెవలప్‌మెంట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు శనివారం బహుమతులు అందించారు. సాఫ్ట్ వేర్ సంబంధించిన ఈ వెబ్సైట్ డెవలప్మెంట్ ఈ నెల 26 వ తేదీ ఉదయం 11.30 గంటలకు ప్రారంభమై 27వతేదీ ఉదయం 11 గంటల 30 నిమిషాలకు ముగిసింది. ఈ 24 గంటల కాలంలో ఏదైనా ఒక అంశం పై వెబ్సైట్ ను రూపొందించడమే ఈ పోటీ ప్రధాన ఉద్దేశం. ఈ పోటీలలో వివిధ ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన 30 టీములు పాల్గొన్నాయి. వివిధ అంశాలపై వీరు డెవలప్ చేసిన వెబ్‌సైట్లను పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు. మూడవ సంవత్సరం ఎఐఅండ్‌డిఎస్ చదువుతున్న పి మధుసూదన రెడ్డి హెల్త్ మేనేజ్మెంట్ సిస్టం వెబ్‌సైట్‌ను తయారు చేసి మొదటి బహుమతి గెలుచుకున్నారు. అదే గ్రూపు ఎఐడిఎస్ రెండవ సంవత్సరం చదువుతున్న ఎం నవీన్ సాయి క్యాంటీన్ మేనేజ్ మెంట్ సిస్టం వెబ్‌సైట్ తయారు చేసి రెండవ బహుమతి గెలుచు కున్నారు. నాలుగ వ సంవ త్సరం సిఎస్‌సి గ్రూపు లోని ఏ మహేశ్వర్ రెడ్డి క్రిప్టో కరెన్సీ వెబ్‌సైట్‌ను తయారు చేసి మూడవ బహుమతి గెలుచు కున్నారు. మొదటి బహుమతి 8 వేల రూపాయలు, రెండవ బహుమతికి 5 వేల రూపాయలు, మూడవ బహుమతికి మూడువేలు రూపాయల నగదు బహుమ తులను అందించారు. మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాల, బెంగళూరుకు చెందిన వాల్యూస్‌స్పిర్ ఎఐ టెక్నాలజీ ప్రైవేటు లిమిటెడ్ కలిసి సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎం రవీంద్రబాబు, ఛైర్మన్ ఎమ్ ఆర్ సునీల్, డైరెక్టర్ డాక్టర్ ఆర్ రాజేంద్రరెడ్డి, అన్ని ప్రిన్సిపల్ డాక్టర్ ఎం లక్ష్మీకాంతరెడ్డి లు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన ఏఐఎన్డిఎస్ విభాగపు హెఓడి లోకేష్, డైరెక్టర్ అకామిక్స్ శరవన్, వాల్యెట్ స్పీర్‌ప్రైవేటు లిమిటెడ్ సీఈవో ఆర్ నాగిరెడ్డి, వీరి టీం , హెచ్‌వోడీలు , అధ్యాపకులు పాల్గొన్నారు.



విజేతలతో మదర్ థెరిసా ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం

శివాలయంలో చోరీ



ప్రజాశక్తి - రొంపిచెర్ల: రొంపిచెర్ల మండలంలోని బొమ్మయ్యగారి పల్లి గ్రామపంచాయతీ కట్టకింద శివాలయంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దొంగలు బంగారు నగలు, నగదు అపహ రించారు. ఉదయం శివాలయానికి అభిషేకానికి వెళ్లిన ఆలయ అర్చకులు మునిరాజ శర్మ చోరీ జరిగినట్లు గుర్తించారు. ఆలయ పాలక మండలి చైర్మెన్, కమిటీ సభ్యులకు చోరీ గురించి తెలిపారు. దొంగలు సీసీ కెమెరాలు, బీరువా తాళాలు, హుండీ తాళాలు పగుల గొట్టినట్లు తెలిపారు. శివాలయంలో ఉన్న బీరువాలోని చీరలు కింద అమ్మవారి తాళిబొట్లు, హుండీలోని నగదు చోరీ అయినట్లు గుర్తించారు. ఆలయ ధర్మకర్త సుధాకర రొంపిచెర్ల పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సంఘటనా స్థలాన్ని ఎస్ఐ మధుసూదన్ సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అఖిలభారత సిఐటియు మహాసభలకు
సిద్ధం అవుతున్న ఎర్రసైన్యం

ప్రజాదృష్టి

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: పోరాటాల రథసారధి ఐక్య పోరాటాల రూపకర్త సిఐటియు 18వ జాతీయ మహాసభలకు జిల్లా నుండి సంఘటిత, అసంఘటిత కార్మికుల ఎర్రసైన్యం సిద్ధం అవుతోంది. ఈనెల 31వ తేదీ నుండీ జనవరి 4వ తేదీ వరకు సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రెడ్‌యూనియన్స్ జాతీయ మహాసభలు విశాఖపట్నంలో జరగనున్నాయి. సమరశీల ఐక్య పోరాటాలతో దేశ వ్యాప్తంగా కార్మిక వర్గ హక్కుల కోసం పోరాడుతున్న సిఐటియు జాతీయ మహాసభలను విజయవంతం చేసేందుకు చిత్తూరు జిల్లా నుండీ పెద్ద సంఖ్యలో స్కీమ్ వర్కర్స్ అంగవాడీ, ఆశా, మిడ్డేమీల్స్, యానిమేటర్స్, 108, 104 తో అసంఘటిత రంగ కార్మికులైన భవన నిర్మాణం వివిధ రంగాల కార్మికులు ఎర్రజెండా చేతబట్టి ఉద్యమాలకు 'సై' అంటూ కదులుతున్నారు.

కార్మిక వర్గ హక్కుల సాధన కోసం ఏర్పడిన సిఐటియు జాతీయ మహాసభలు మొట్టమొదటి సారి ఆంధ్రరాష్ట్రంలో జరగనున్నాయి. దేశ వ్యాప్తంగా కార్మికవర్గాన్ని ఐక్యపర్చడంతో సిఐటియు అగ్రభాగంలో వుంది. ఎప్పటికప్పుడు కార్మికవర్గంపై జరుగుతున్న దాడులపై పోరా టాలు సాగిస్తూ ప్రభుత్వాలు కార్మికవర్గం హక్కు లు హరిస్తున్నప్పుడల్లా కార్మికవర్గ గళం వినిపి స్తోంది. 1974 చారిత్రాత్మక రైల్వే పోరా టం, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు సమరశీల పోరాటా లతో పాటు 1975 ఎమర్జెన్సీని ఎదురించిన ఏకైక ట్రేడ్ యూనియన్ సిఐటియు ప్రస్తుత మోడీ ప్రభుత్వం కార్మిక వర్గ హక్కులను హరించి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాల మార్పును నిరసిస్తూ దేశవ్యాప్తంగా సమరశీల పోరాటాలు నిర్వహిస్తోంది.

చిత్తూరు జిల్లాలో అంగన్‌వాడీల హక్కుల కోసం ఉద్యమిస్తూ అంగన్‌వాడీల వీరోచిత సమ్మెను జిల్లాలోని అన్ని ప్రాజెక్టుల్లో విజయ వంతం చేసింది. ఆశా, మిడేమీల్స్, యానిమేటర్స్ హక్కుల కోసం అవిశ్రాంత పోరాటాన్ని సాగిస్తోంది. పోరాడి సాధించుకున్న అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేసే ప్రయత్నాన్ని అడ్డకుంటోంది. 108, 104 ఉద్యోగుల సమస్యలపై పోరాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యం సేవలు అందించేందుకు కృషి చేస్తోంది. స్త్రీశిశు సంక్షేమశాఖను నిర్వేయం చేసే ప్రయత్నాలను అడ్డుకుంటూ సేవ్ ఐసిడిఎస్ పేరిట దేశవ్యాప్త ఉద్యమాలను నిర్వహిస్తూ ఓ వైపు కార్మిక హక్కులు మరో వైపు ప్రజల సంక్షేమం కోసం పోరాటాన్ని సాగిస్తోంది. స్వాతంత్ర్యం వచ్చిన 75 సంత్సరాల్లో ఎన్నడూ లేని విధంగా బిజేపి పాలనలో సంఘటిత, అసం ఘటిత కార్మికులు అనేక సవాళ్లను ఎదుర్కొం టున్నారు. 29 కార్మిక చట్టాల్లో మార్పులు తీసుకొచ్చి 4 కోడ్‌లు తెచ్చింది. కార్మిక వర్గం ఎదు ర్కొంటున్న సమస్యలపై యావత్తు కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి కార్మిక హక్కుల కోసం దేశవ్యాప్తంగా పోరాడే మహత్తర కర్తవ్యాలను ఎలా నిర్వహిం చాలో విశాఖలో జరగనున్న అఖిల భారత సిఐటియు 18 మహాసభ దిశా నిర్దేశం చేయ నుంది. ఎంతో విశిష్టత కలిగిన అఖిల భారత సిఐటియు 18వ జాతీయ మహాసభలను విజయ వంతం చేసేందుకు సిఐటియు, అను బంధ సంఘాల నాయకులు జిల్లాలోని సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు జనవరి నాలుగో తేదీ 'చలో విశాఖ' పేరిట ఎర్రజెండాలతో కదలి రావాలని పిలుపునిచ్చారు.




యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈవో రాజేంద్రప్రసాద్

యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో యుటిఎఫ్ రూపొందించిన డైరీ, క్యాలెండర్, అధ్యాపక దర్శినిలను జిల్లా విద్యాశాఖ అధికారి రాజేంద్రప్రసాద్ డీఈవో కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి ఉపాధ్యాయులు విశేషంగా కృషి చేయాలని, ఉపాధ్యాయులకు ఉపయోగపడే డైరీలను అధ్యాపక దర్శిని, రూపొందించడం, భవిష్యత్తు తరాలను రూపొందించే ఉపాధ్యాయుల పాత్రను, ఔన్నత్యాన్ని పెంపొందించే విధంగా రూపొందించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు సోమశేఖర నాయుడు, రాష్ట్ర కార్యదర్శి జీవీ రమణ, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె రెడ్డప్ప నాయుడు ఎన్ మణిగండన్, జిల్లా గౌరవాధ్యక్షులు కె సుబ్బారెడ్డి, సహాధ్యక్షులు రెహానా బేగం, డి ఏకాంబరం, రాష్ట్ర కౌన్సిలర్ బాషా, జిల్లా కార్యదర్శులు బి ఈశ్వర మహేంద్ర, వంటపల్లి సురేష్, పీసీ బాబు, ఎం శ్రీనివాసులు, కె వంశీకృష్ణ, ఎన్ శేఖర్, బి రామమూర్తి నాయక్, జిల్లా ఆడిట్ కన్వీనర్ సి వెంకటేశులు, ఎంవి రమణ, బివి రమణ, నాయకులు యువరాజు, రవీంద్ర, రాజేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో అన్నదానం


ఆలయంలో అన్నదానం చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: మండల కేంద్రంలోని ముత్యాలమ్మ ఆలయంలో శనివారం అయ్యప్పస్వామి భక్తుల భజన మండలి బృంద సభ్యులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం ప్రతి శనివారం నిర్వహిస్తామని ఆయ్యప్ప భక్తులు తెలిపారు.

సిసి రోడ్లకు భూమిపూజ


సిసి రోడ్లకు భూమిపూజ చేస్తున్న మోహన్‌మురళి

ప్రజాశక్తి - వెదురుకుప్పం: వెదురుకుప్పం మండలంలో మారేపల్లి హరిజనవాడలో రూ.12.60 లక్షల, మొండి వెంగనపల్లి పంచాయతీ బండ మీద ఇండ్లులో రూ. 7.50 లక్షల వ్యయం తో చేపట్టిన సిమెంట్ రోడ్లకు వెదురుకుప్పం మండల టిడిపి అధ్యక్షులు మోహన్ మురళి శనివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెదురుకుప్పం మండలానికి గతంలో ఎప్పుడూ లేని విధంగా స్థానిక ఎమ్మెల్యే నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మారేపల్లి సర్పంచ్ అన్నా రాశి, మొండివెంగనపల్లి ఉపసర్పంచ్ భాస్కర్ రెడ్డి, పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ మధుసూదన్ రెడ్డి, ఏపీఓ మీనాకుమారి, పంచాయతీ కార్యదర్శి మహేష్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ గిరి, బూత్ కన్వీనర్ పోటురాసి శ్రీధర్, ఎంసీ డైరెక్టర్ లక్ష్మిరెడ్డి, టిడిపి మండల కార్యనిర్వాహక కార్యదర్శి విక్రమ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, హరినాథ్ పాల్గొన్నారు.

2 నుండి గ్రామాల్లో రీసర్వే


గ్రామ సభల్లో మాట్లాడుతున్న అధికారి

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలో జనవరి 2వ తేదీ నుండి రీసర్వే నిర్వహించనున్నట్లు డిప్యూటీ తహశీల్దార్ అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మండలంలోని ధర్మపురం, కమ్మపల్లి, లక్కనపల్లి, గంగినాయన పల్లి, పెద్ద చెల్లారగుంట, దేవదొడ్డి, గ్రామ పంచాయతీలలో అవగాహన ప్రారంభించారు. ఆయా గ్రామాల రెవెన్యూ పరిధిలోని రైతులకు అవగాహన కల్పించారు. అధికారులు ఆర్ ఐ దామోదర్ ఆచారితో పాటు వీఆర్‌ఓ శంకర్, సర్వేయర్ ప్రసాద్, చరణ్, లోకేష్, హరీష్, రైతులకు అవగాహన కల్పించారు. రీ సర్వేకు బైరెడ్డిపల్లి మండల పంచాయతీలలో సంబంధించిన రైతులు జనవరి రెండవ తేదీ నుండి వారి పొలాల వద్దకు వచ్చే రెవెన్యూ అధికారులకు సహకరించాలని, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ అశోక్ తెలిపారు.

శ్రీవారి భక్తులకు అన్నదానం

ప్రజాశక్తి - రొంపిచెర్ల: వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని తిరుమలకు పాదయాత్రగా వెళ్తున్న శ్రీవారి భక్తులకు రొంపిచెర్ల మండలం బండ కింద పల్లి గ్రామం మల్లెల్లవారి వద్ద పీలేరు, మల్లెల్లవారి గ్రామస్తులు అన్నదానం నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా కర్ణాటక, ఆంధ్ర రాష్ట్రాల నుండి శ్రీవారి భక్తులు పాదయాత్రగా తిరుమల కు చేరుకుంటారు. దీంతో శ్రీవారి భక్తులకు పీలేరు, రొంపిచెర్ల మండలం మల్లెల్లవారి గ్రామస్తులు శ్రీవారి భక్తులకు అన్నదానం చేశారు. అల్పాహార విందు అందించారు. భక్తుల కావాల్సిన మెడికల్ కిట్లను ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీవారి భక్తులు దాతలను అభినందించారు. మంచి మనసుతో దాతృత్వం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.


కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

పోలీసుల కవాతు

ప్రజాశక్తి -తవణంపల్లి: పుటపల్లి ఎస్ఐ నాయక్ ఆధ్వర్యంలో పోలీసులు శనివారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు పక్కన బండ్లను అడ్డంగా ఉంచి ట్రాఫిక్ ఇబ్బందులు కలిగిస్తున్న వారిని గుర్తించి, వారికి తగిన హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, వాహనదారులకు సాఫీగా రాకపోకలు సాగించేందుకు సహకరించాలని సూచించారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాల పాటింపు విషయంలో అవగాహన కల్పిస్తూ, పట్టణంలో క్రమశిక్షణతో కూడిన వాతావరణం ఉండాలని కోరారు. గ్రామాల్లో అవాంఛనీయ కార్యక్రమాలు జరగకుండా శాంతి భద్రతలు పాటించాలని ఎస్ఐ నాయక్ ప్రజలకు పలు సూచనలు చేశారు. ఈ చర్యతో తవణంపల్లిలో ట్రాఫిక్ సమస్యలు తగ్గి, ప్రజల భద్రత మరింత మెరుగుపడుతుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

రైతులకు యూరియా పంపిణీ



ప్రజాశక్తి- రామకుప్పం: రైతులకు యూరియా కొరత లేకుండా కూటమి ప్రభుత్వం సరఫరా చేస్తుందని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కృష్ణ నాయక్, రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని తండాలో రైతులకు ప్రభుత్వం అందిస్తున్న యూరియాను ఆర్ బి కె ల వద్ద పంపిణీ చేశారు. ప్రభుత్వం ముందు చూపుతో యూరియా తో పాటు రైతులకు కావలసిన మౌలిక వసతులు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

బాల్య వివాహాలు, మహిళలపై దాడులు అరికట్టాలి



ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: క్షేత్ర స్థాయిలో బాల్య వివాహాల నిర్మూలన, మహిళలపై లైంగిక దాడుల నిర్మూలనకు తగిన చర్యలు తీసుకోవాలని శిశుసంక్షేమ శాఖాధికారిలు పేర్కొన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గంగాధర నెల్లూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మీటింగ్ హాల్లో మిషన్ వాత్సల్య మిషన్ శక్తి పథకాల అమలుపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా మహిళాభివ ృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారి వెంకటేశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో బాల్య వివాహాల నిర్మూలన, మహిళలపై లైంగిక దాడుల నిర్మూలనకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ, వార్డు స్థాయిలో అన్ని శాఖలకు సంబంధించి అధికారులతో కన్వీనర్‌గా ఉన్న మహిళా పోలీస్ సమావేశం ఏర్పాటు చేసి అందులో మహిళలు బాలలకు సంబంధించిన సమస్యల గురించి చర్చించి తగు చర్యలు తీసుకునే విధంగా ప్రతి నెల మొదటి, మూడవ శుక్రవారం సమావేశాలు నిర్వహించి అంశాలను సంబంధిత జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయానికి సమర్పించాలని ఆదేశించారు. పిల్లలను మాదకద్రవ్యాల వినియోగం నుండి రక్షించేందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దగ్గరలో ఉన్న షాపులపై నిఘా ఉంచి మాదకద్రవ్యాలు అమ్ముతున్నట్లు తెలిస్తే పోలీసులకు సంబంధిత అధికారులకు తెలపాలని కోరారు. ఇందులో భాగమైన ఊయల కార్యక్రమం గురించి తెలిపారు. గృహహింసను ఎదుర్కొంటున్న మహిళలు పునరావాసం కోసం న్యాయం కోసం ఉమెన్ హెల్ప్ లైన్ 181 నంబరు సంప్రదించాలని లేదా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన సఖీ వన్ స్టాప్ సెంటర్‌ను సంప్రదించాలని సూచించారు. పోక్సో టీనేజ్ ప్రెగ్నెన్సీ, వివాహం చేసుకున్న కొద్ది రోజులకే క్షణికావేశంతో విడిపోవడం వంటి వారు కూడా ఈ వన్ స్టాప్ సెంటర్‌లో నిర్వహిస్తున్న కౌన్సెలింగ్‌ను పెళ్లికి ముందు యువతి యువకులు సద్వినియోగం చేసుకునేందుకు ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి అన్ని మండలాలకు చెందిన అధికారులు జెడి నెల్లూరు ఎంపీడీవో మనోహర్ గౌడ్, నియోజకవర్గంలోని అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, డిసిపిఓ సుబ్రహ్మణ్యం, ఓఎస్‌సి అడ్మిన్ చందు రాణి, మెడికల్ ఆఫీసర్లు, సిడిపిఓ పద్మ సునంద, డిస్ట్రిక్ మిషన్ కోఆర్డినేటర్ శోభ, నిర్మల, ఎంఈఓ లు ఆంజనేయులు శెట్టి, గుణశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : గుండె సంబంధిత వ్యాధులకు సంబంధించి బెంగళూరు వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో ఈనెల 28వ తేదీ (ఆదివారం) చిత్తూరు రూరల్ మండల తుమ్మిందపాళ్యం జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ గుండెకు సంబంధించిన వివిధ రకాల వ్యాధులకు సంబంధించి బెంగళూరు వైట్ ఫీల్డ్ లోని వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహిస్తారని, అవసరమైన వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయిస్తారన్నారు. ఈ అవకాశాన్ని నియోజక వర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

వినాయకుని సేవలో ఎమ్మెల్యే

ప్రజాశక్తి- ఐరాల: శ్రీ వరసిద్ధి వినాయక స్వామిని కమలాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే పుత్త కృష్ణచైతన్యరెడ్డి శనివారం దర్శించుకున్నారు. వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి తీర్థప్రసాదాలు, శేషవస్త్రం, చిత్రపటాన్ని ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరింటెండెట్ వాసు పాల్గొన్నారు.

గోశాల తనిఖీ

ప్రజాశక్తి- ఐరాల: వరసిద్ధి వినాయక స్వామి ఆలయ గోశాలను ఆ ఆలయ ఛైర్మన్ మణి నాయుడు , దేవస్థానం ఈవో పెంచల కిషోర్ విస్తృత స్థాయిలో శనివారం తనిఖీలు నిర్వహించారు. గోవులకు దాన, వరిగడ్డి, పచ్చి గడ్డి, సకాలంలో అందిస్తున్నారా? లేదా.. అని తనిఖీలు చేశారు. అన్ని ఆవులకు ఎద్దులకు కొద్దిసేపు తిరగడానికి వదలాలని సిబ్బందికి సూచించారు. తరువాత ఆవులకు దాణా తినిపించారు. ఈ కార్యక్రమంలో గోశాల ఏఈఓ ధనంజయ, సూపరింటెండెంటు వాసు పాల్గొన్నారు.


ఉన్నత పాఠశాల తనిఖీ

ప్రజాశక్తి -వెదురుకుప్పం: పదవ తరగతి పరీక్షల వంద రోజుల కార్యక్రమానికి సంబంధించి వెదురుకుప్పం జెడ్‌పి హైస్కూల్‌లో నిర్వహిస్తున్న ముస్తాబ్ కార్యక్రమాన్ని మండల ఎంపీడీఓ పురుషోత్తం శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో ఎంపీడీఓ మాట్లాడుతూ విద్యార్థులకు పదో తరగతి పరీక్షల ప్రిపరేషన్ కి సంబంధించి పలు మెలకువలను తెలిపారు.

హౌసింగ్ లేఅవుట్‌ల పరిశీలన

ప్రజాశక్తి- వెదురుకుప్పం: బొమ్మయ్య పల్లి హౌసింగ్ లేఅవుట్‌లో ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం కింద మంజూరు అయిన సీసీ కాలువల నిర్మాణాన్ని ఎంపీడీఓ పురుషోత్తం శనివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి దామోదరం, ప్రధానోపాధ్యా యుడు శివశంకర్, ఉపాధ్యాయులు, హౌసింగ్ ఇన్‌ఛార్జ్ ఏఈ ప్రభాకర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ అంజి పాల్గొన్నారు.

మురళీమోహన్‌కు పలువురు అభినందనలు



ప్రజాశక్తి- కార్వేటినగరం : తోటి మురళీమోహన్‌ను జనసేన చిత్తూరు జిల్లా పార్లమెంట్ అధికార ప్రతినిధిగా ఎంపిక చేసినందుకు జనసేన టౌన్ ప్రసిడెంట్ తాయ్యురు రాజేష్, మండల ఉపాధ్యక్షులు ఉసురుపాటి విజయ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నుండి జిల్లా స్థాయికి ఎదగడం సంతోషకరంగా ఉందన్నారు. ఆ పార్టీ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని పేర్కొన్నారు. ఎమ్మెల్యే థామస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నరేష్, ప్రవీణ్, వెంకటేష్, సోమశేఖర్ పాల్గొన్నారు.

పలు పంచాయతీల్లో గ్రామసభలు

ప్రజాశక్తి -సోమల: సోమల మండలం వల్లిగట్ల, కామిరెడ్డి వారి పల్లి పంచాయతీలలో సచివాలయాల వద్ద రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కుత్బుతుల్లా ఆధ్వర్యంలో శనివారంరీ సర్వే గ్రామ సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల కోసం రీ సర్వే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని రైతులు రీసర్వేని సద్వినియోగం చేసుకొని తమ భూముల హద్దులు ఇతర సర్వే సంబంధిత సమస్యలు పరిష్కరించుకోవచ్చునని కోరారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు సుబ్బరాయుడు, విశ్వ ,వీఆర్వో రామస్వామి, సర్వేయర్, వీఆర్‌ఏ లత రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

తహశీల్దారుకు సన్మానం

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలంలోని కళాతరంగిణి సంస్త నిర్వాహకులు రాజేష్ శనివారం మండల తహశీల్దారు ఎంఎస్ ప్రసన్నకుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కళాతరంగిణి సమస్త తరపున ఆయనకు జ్ఞాపికను అందించి కండువా కప్పి ఘనంగా సన్మానించారు. రాబోయే నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని తహశీల్దారుకు ముందస్తు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజాప్రయోజన కార్యక్రమాల్లో ఆయన అందిస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ సిబ్బంది ఆరే దాము, వీఆర్‌ఏలుపాల్గొన్నారు.

భూ రీ సర్వేపై అవగాహన

ప్రజాశక్తి- రామకుప్పం: మండలంలో భూమి రీ సర్వే పై ప్రజలకు అవగాహన ఉండాలని తహశీల్దార్ కౌలేష్ పేర్కొన్నారు. శనివారం పంద్యాల మడుగు గ్రామ పంచాయతీలో భూమి రి సర్వే పై అవగహన ర్యాలీ చేపట్టారు. గత ప్రభుత్వంలో భూహక్కుదారులకు పేర్లు మార్పులు, సర్వే నెంబర్లు, భూమి విస్తీర్ణం తదితర వాటి సమస్యలను పరిష్కరించేందుకు ప్రజలు సహకరించా లన్నారు. ఈ కార్యక్రమంలో క ృష? నాయక్, విశ్వనాథ్, గంట్ల గౌడు, శ్రీనివాసులు గౌడు, చంద్రరెడ్డి, అప్పాల, పరశురామ్, ప్రసాద్, శివరాం, మురుగేష్, వెంకటాచలం , రైతులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి: ఎమ్మెల్సీ

ప్రజాశక్తి- రామకుప్పం: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కృషిచేస్తూ చేపడుతున్న అభివృద్ధి పథకాలు, కార్యక్రమాలను కార్యకర్తలు గ్రామస్థాయిలో ప్రజలకు వివరించాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కోరారు. కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలంలో టిడిపి సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి లక్ష మెజార్టీయే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు క్లుప్తంగా వివరించి పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై మండలం లోని సుమారు 25 కుటుంబాలు వైసిపి ని వీడి టిడిపిలో చేరారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమాల్లో టిటిడి బోర్డ్ సభ్యుడు శాంతరామ్, రాష్ట్ర నేతలు మునస్వామి, పట్రా నారాయణ, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శిలు వెంకటరమణ, కామరాజ్ నాయక్, మాజీ అధ్యక్షులు ఆనంద్ రెడ్డి, ఆంజనేయ రెడ్డి,శ్రీనివాసులు రెడ్డి, రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్, చిన్ని క ృష్ణ, చలపతి, రామ్మూర్తి, గుర్రప్ప, వెంకట్రామి గౌడు, రవిరెడ్డి, అప్పాలా, జ్ఞానశేఖర్ పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలకు మోటారు విరాళం



ప్రజాశక్తి -సోమల: మండల కేంద్రమైన సోమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భూగర్భ నీళ్ల ట్యాంక్ నుండి ఓవర్ హెడ్ ట్యాంకు నీటిని అందించేందుకు మోటారు లేకపోవడంతో గ్రామానికి చెందిన కామిశెట్టి నగేష్ 16 వేల రూపాయల విలువ చేసే మోటారును ప్రధానోపాధ్యాయులు హేమ సుధాకర్‌కు అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ నగేష్ ప్రతి ఏడాది విద్యార్థుల కోసం తన వంతు సాయంగా విద్యాసామగ్రి పంపిణీ చేస్తూ తన ఉదారతను చాటుకుంటున్నారని పాఠశాలలో నీటి సమస్య పరిష్కారానికి మోటారు అవసరమని తెలపగానే మోటారు కొని అందించడం హర్షణీయమన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో పుడమిని కాపాడుకుందాం: ఏఎంసీ చైర్మన్



ప్రజాశక్తి -కుప్పం: పురుగుల మందు లేని ప్రకృతి వ్యవసా యంతో పుడమిని కాపాడుకునేందుకు ప్రతి రైతు ముందుకు రావాలని కుప్పం ఏఎంసీ చైర్మన్ రాజు పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కుప్పం ఎంపీడీవో కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయంపై ఆర్‌వైఎస్‌ఎస్ సిబ్బందికి అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ పురుగుల మందు లేని వ్యవసాయ విధానంతో అధిక దిగుబడులు సాధించవచ్చని ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెట్టాలని అందుకు ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే లాభాలను రైతులకు వివరించాలని సూచించారు. రైతులు డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయడం ద్వారా అధిక దిగుబడులకు పొందవచ్చని రైతులకు ఎప్పటికప్పుడు అగ్రికల్చర్, హార్టికల్చర్, సెరికల్చర్ అధికారులు పంట మెలుకులపై అవగాహన కల్పిస్తామన్నారు. వ్యవసాయానికి వాడుతున్న పురుగుల మందు కారణంగా భవిష్యత్తులో ఓజోన్ పొర మరింత దెబ్బతినే అవకాశం ఉందని, కెమికల్ కారణంగా భూమి సైతం తన స్వభావాన్ని కోల్పోయే పరిస్థితి నెలకొందన్నారు. సంప్రదాయ వ్యవసాయ పద్ధతుల ద్వారా ప్రక ృతి వ్యవసాయం చేస్తే స్వఛమైన ఆహార పదార్థాలను పండించవచ్చని దీని ద్వారా మరింత ఆదాయాన్ని రైతులు పొందు తార న్నారు. ప్రభుత్వం సైతం పురుగుల మందులేని వ్యవసాయంలో ప్రోత్స హిస్తుందని కుప్పం ప్రాంత రైతులు క్రమేణ ప్రక ృతి వ్యవసాయంపై దృష్టి పెట్టే విధంగా వారిని మరింత చైతన్యవంతులు చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా కుప్పంలో చేపట్టిన టాటా నర్వ్ సెంటర్ తో పాటు సంజీవిని పట్ల గ్రామీణ లకు మరింత అవగాహన కల్పించాలన్నారు. కుప్పంలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన సంజీవిని కార్యక్రమాన్ని త్వరలో సీఎం చంద్రబాబు చిత్తూరు జిల్లాలో ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్నారన్నారు. ఈ కార్యక్రమం లో బాజీ బాబు నోడల్ ఆఫీసర్ డి పిఎం అమృత వల్లి, ఏడి ఆర్టికల్చర్ పల్లవి, కడ సభ్యుడు వెంకటేష్, ఎ పి ఎం చంద్ర శేఖర్, మోహన్, సంఘమిత్రలు, సీఆర్పీలు పాల్గొన్నారు.

సంగీత కార్యక్రమాల నిర్వహణ అభినందనీయం: ఎమ్మెల్యే



ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : విద్యార్థులు సంగీత కార్యక్రమాల నిర్వహణ అభినందనీయమని ఎమ్మెల్యే మురళీమోహన్ పేర్కొన్నారు. చిత్తూరులోని విజయం సీనియర్ సెకండరీ స్కూల్, "మెలోడీ మాస్టర్స్ 2025" పేరుతో గొప్ప సంగీత కచేరీని విజయవంతంగా నిర్వహించింది. ఇందులో పాఠశాలకు చెందిన 250 మంది ప్రతిభావంతులైన విద్యార్థులు పాల్గొన్నారు. చిత్తూరులోని విజయం ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలోని గరుడ ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు, అతిథులు, సంగీత ప్రియుల నుండి ఉత్సాహభరితమైన స్పందన లభించింది. ఈ కచేరీ భక్తి, శాస్త్రీయ మరియు శ్రావ్యమైన ప్రదర్శనల గొప్ప మిశ్రమాన్ని ప్రదర్శించింది. విద్యార్థుల సంగీత నైపుణ్యం, క్రమశిక్షణ, సాంస్కృతిక విలువలను హైలైట్ చేసింది. ప్రేక్షకులు మనోహరమైన ప్రదర్శనలు, సమన్వయంతో కూడిన ప్రదర్శనలకు ఆకర్షితులయ్యారు. ఈ కార్యక్రమానికి పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కె మురళీ మోహన్, విజయం గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ డాక్టర్ తేజోమూర్తి, అకడమిక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎం శైలజా మూర్తి, ఆంధ్రా యూనివర్సిటీ రీజనల్ కోఆర్డినేటర్ డాక్టర్ పావని భీసెట్టి సహా అరుణ కుమారి , సహదేవ నాయుడు , లీలా మనోహర్ , రామ్ మూర్తి ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కె. మురళీ మోహన్ పెద్ద సంఖ్యలో విద్యార్థుల భాగస్వామ్యంతో ఇంత గొప్ప సంగీత కార్యక్రమాన్ని నిర్వహించి నందుకు విజయం సీనియర్ సెకండరీ స్కూల్‌ను అభినందించారు. విద్యార్థుల వ్యక్తిత్వం, క్రమశిక్షణ మరియు భావోద్వేగ సమతుల్యతను రూపొందించడంలో సంగీతం కీలక పాత్ర పోషిస్తుందని, విజయం వంటి సంస్థలు విద్యా మరియు సాంస్కృతిక కార్యకలాపాలకు సమాన ప్రాముఖ్యత ఇవ్వడం ద్వారా ఒక ఉదాహరణగా నిలుస్తున్నాయని ఆయన నొక్కి చెప్పారు. చిత్తూరుకు ఇంత ప్రతిష్టాత్మకమైన సాంస్కృతిక కార్యక్రమాన్ని తీసుకువచ్చినందుకు యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులను ఆయన అభినందించారు. విద్యార్థులు తమ ప్రతిభను నమ్మకంగా, అంకితభావంతో కొనసాగించాలని ప్రోత్సహించారు. ఇతర ప్రముఖులు కూడా విద్యార్థులు, అధ్యాపకుల కృషిని ప్రశంసించారు, సమగ్ర విద్యలో కళ, సంగీతం, సాహిత్యం ప్రాముఖ్యతను కొనియాడారు. మెలోడీ మాస్టర్స్ 2025 ను చిరస్మరణీయమైన , విజయవంతమైన కార్యక్రమంగా మార్చినందుకు, విజయం గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ యాజమాన్యం అతిథులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు , విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపింది.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం



ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : ప్రకృతి వ్యవసాయంతో పంటలు సాగు చేయడం వల్ల రసాయనాల వాడకం ఉండదని జీవామృతం కాషాయాలతో సాగు చేస్తారని దీంతో ఆరోగ్యం, ఆదాయం సాధ్యం అవుతాయని చిత్తూరు వనరుల కేంద్రం అగ్రికల్చర్ ఆఫీసర్ లక్ష్మీ ప్రసన్న అన్నారు. శనివారం మండలంలోని కటిక పల్లి లో మండల వ్యవసాయ అధికారి కుసుమ ఆధ్వర్యంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రసన్న రైతులకు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం లో పంట సాగు, చీడపీడల నివారణ, అధిక దిగుబడులు కోసం జీవామృతం వాడకం, కలుపు నివారణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు , అంతర పంటలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. తక్కువ కాలంలో అధిక దిగుబడి ఇచ్చే బహువార్షిక సొంతంగా విత్తనాలను , దేశీవాలి విత్తనాలను రైతులు వాడుకోవావాలన్నారు. మండలంలో అన్ని పంచాయతీ రైతులతో రసాయనాలు లేని ప్రక ృతి వ్యవసాయ పద్ధతుల లో పంట సాగు పై రైతులకు అవగాహన కల్పించి వారికి శిక్షణ సర్టిఫికెట్ రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో కటిక పల్లి సెక్టార్ విహెచ్ఎ సంధ్య, రైతులు గుణశేఖర్ నాయుడు, కేఎం రవి కొత్తపల్లి శేఖర్, బాబు నాయుడు, శంకర్, గోపి, త్యాగరాజు నాయుడు సౌందర్య మురగయ్య సుబ్రమణ్యం పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం..

కుప్పంలో సైకిల్ ర్యాలీ



ప్రజాశక్తి-కుప్పం: ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో భాగంగా కుప్పం హాకింగ్స్ పాఠశాల విద్యార్థులు కృష్ణగిరి రోడ్డు వద్ద నుండి పాఠశాల ఆవరణ వరకు సుమారు 4.7కిలోమీటర్ల సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ హాఫీజ్ మాట్లాడుతూ.. నేటితరం పాశ్చాత్య పోకడలకు అలవాటుపడి ఆరోగ్యాన్ని పాడు చేసు కుంటున్నారని, ఆరోగ్యవంతుడే ప్రపంచంలో అసలైన ధనవంతుడని, ఆరోగ్యమే మహాభాగ్యమని హితువు పలికారు. మనిషి జీవితానికి నడక, నడత చాలా అవసరమని, నిత్యం వ్యాయామం చేయడంతో పాటు సైకిల్ తొక్కడం అలవాటుగా చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. సైకిళ్ళను ఉపయోగించడం ద్వారా పర్యావరణాన్ని పరి రక్షించవచ్చని, ఇంధనాన్ని పొదుపుగా వాడవచ్చని సూచించారు. సైకిల్ రేస్ లో విజయం సాధించిన వారికి పాఠశాల తరపున బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఆర్ హాస్పిటల్ అధినేత సురేష్, ఉప ప్రధానాచార్యులు అరుణాసింగ్ చౌహాన్, కిండర్ గార్టెన్ కోఆర్డినేటర్ నదియా, గౌతమన్, ఉపాధ్యాయులు,సిబ్బంది, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-కుప్పం: కుప్పం మండలం నూలుకుంట గ్రామంలో నాగరాజు కుమారుడు కాళీ (35) ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఓ మహిళతో వివాహేతర సంబంధం నేపథ్యంలో ఇటీవల కాళీ గొడవపడి తీవ్రమనస్థాపంతో ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. కాళీ కల్లుగీత కార్మికుడిగా పనిచేస్తున్నాడు. కాళీ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కుప్పం ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపిన 18 మందికి జరిమానా

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: మద్యం తాగి వాహనాలు నడిపిన 18 మందికి ఒక్కొక్కరికి పది వేలు చొప్పున 1,80,000 వేల రూపాయలు జరిమానాను ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి విధిస్తూ శనివారం తీర్పు నిచ్చారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ నిర్వహించిన వాహన తనిఖీల సందర్భంగా మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 18 మంది వ్యక్తులు పట్టుబడ్డారు. వీరిని శనివారం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టులో ప్రవేశపెట్టామని న్యాయమూర్తి కుమారి ఉమాదేవి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున మొత్తం రూ.1,80,000 లక్షల జరిమానా విధించారన్నారు. మద్యం తాగి వాహనం నడపడం ప్రమాదకరమని, ఇది వాహనదారుల ప్రాణాలకు మాత్రమే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు కలిగిస్తుందని , ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ హెచ్చరించారు.



అదనపులోడు రాయితీని సద్వినియోగం చేసుకోండి: ఏఈ

ప్రజాశక్తి -సోమల: ఇంటి అవసరాల నిమిత్తం గృహ వినియోగదారులు తాము వినియోగిస్తున్న విద్యుత్తు లోడుకు సరిపడా అదనపులోడు అవసర నిమిత్తం ప్రభుత్వం అందిస్తున్న రాయితీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ట్రాన్స్‌కో ఎఇ మహేందర్ రెడ్డి కోరారు. వలిగట్ల కామిరెడ్డి వారి పల్లి కందూరు తమ్మి నాయుని పల్లి పంచాయతీలలో సిబ్బందితో కలిసి ఆయన పర్యటించి రైతులతో గృహ విద్యుత్ వినియోగదారులతో మాట్లాడి కరపత్రాలు అందజేసి అదనపులోడు కోసం ప్రభుత్వం అందిస్తున్న రాయితీ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడికి సన్మానం

ప్రజాశక్తి-పెద్దపంజాణి: టిడిపి చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులుగా వికోటకు చెందిన మాజీ మార్కెటింగ్ చైర్మన్ రామచంద్ర నాయుడు ని నియమిస్తూ రాష్ట్ర టిడిపి అధినాయకత్వం ప్రకటించింది. ఈ సందర్భంగా మండల టిడిపి శ్రేణులు ఆయన స్వగృహంలో కలసి ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు రామచంద్ర నాయుడు మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షులు గా నియమించిన చంద్రబాబుకు ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని అన్నారు. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి గెలుపు లక్ష్యంగా పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ప్రధాన కార్యదర్శి ఏ.చలపతి, లింగాపురం సర్పంచ్ రుద్రమూర్తునాయుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎం.శంకరప్ప,సింగల్ విండో డైరెక్టర్ ఓ.గంగప్ప,సీనియర్ నాయకుడు శివాడి నాగరాజ పాల్గొన్నారు.



ఘనంగా కెఇసి వ్యవస్థాపక దినోత్సవం

ప్రజాశక్తి-కుప్పం: కుప్పం ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కుప్పం బీసీఎన్ విద్యాసంస్థల అధినేత బిసి నాగరాజ్ జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ నాగరాజ్ మాట్లాడుతూ.. ఒకప్పుడు వెనుకబడిన కుప్పం ప్రాంతంలోని విద్యార్థులకు సాంకేతిక విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి కల్పించాలనే మహత్తర లక్ష్యంతోనే కుప్పం ఇంజనీరింగ్ కాలేజీతో పాటు డిగ్రీ, పాలిటెక్నిక్, నర్సింగ్, జూనియర్ కళాశాల, కుప్పం పబ్లిక్ స్కూల్లను స్థాపించినట్లు తెలిపారు. బీసీఎన్ విద్య సంస్థల్లో చదువుకున్న అనేక మంది విద్యార్థులు నేడు ప్రముఖ కార్పొరేట్ సంస్థల్లో, ప్రభుత్వ రంగ సంస్థల్లో సేవలందిస్తూ, దేశ విదేశాల్లో ఉన్నత హోదాల్లో కొనసాగుతున్నారని పేర్కొన్నారు. బిసిఎన్ వి ద్యాసంస్థల్లో పనిచేస్తున్న 478 మంది బోధన, బోధనేతర సిబ్బందికి ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున, మొత్తం రూ.23.9 కోట్ల విలువైన గ్రూప్ ఇన్సూరెన్స్ చేస్తున్నట్లు ప్రకటించారు. కుప్పం మండలం మోట్లచేను గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు రూ.3 లక్షల వ్యయంతో సాంస్క ృతిక కళావేదిక, సరస్వతి దేవి విగ్రహాన్ని బీసీఎన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించి ప్రారంభించారు.ఈ కార్యక్రమములో కళాశాల వైస్ చైర్మన్ డాక్టరు సునీల్ రాజ్, సెక్రటరీ సాగర్ రాజ్ , ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డా.లోకేష్,రవీంద్ర కుమార్, మాధవన్, డాక్టరు శరవణ, గంగాధరన్, పి ఆర్ ఓ ప్రవీణ్ కుమార్, డాక్టరు వీణ, డా. దివ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భక్తులకు పాలు, బిస్కెట్లు పంపిణీ

ప్రజాశక్తి-సోమల: వైకుంఠ ఏకాదశి పర్వదినం కోసం కర్ణాటక రామసముద్రం పుంగనూరు చౌడేపల్లి తదితర ప్రాంతాల నుండి తిరుమలకు పాదయాత్రగా వెళుతున్న శ్రీవారి భక్తులకు సోమలవాసులు పాలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. సోమల పంచాయతీ దిడ్డివారి పల్లె గ్రామస్తులు శనివారం ఉదయం 3 గంటల నుండి 8 గంటల వరకు పాలు, టీ, కాఫీ, బిస్కెట్లు పంపిణీ చేశారు. దాదాపు 3,000 మంది పాదయాత్రగా వెళుతున్న భక్తులకు తమ వంతు సాయంగా ఎముకలు కొరికే చలిలో దిడ్డి వారి పల్లి బస్టాండ్ వద్ద గ్రామస్తులు స్టవ్ సిలిండర్ ఇతర పాత్ర సామాన్లు దాదాపు 100 లీటర్లకు పైగా పాలు సిద్ధం చేసుకుని పాదయాత్రగా వెళుతున్న భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ సుబ్రహ్మణ్యం రామ్మోహన్ రత్నన్న పాల రెడ్డి లలిత గిరిజ గ్రామస్తులు పాల్గొన్నారు.